దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో రాణించాలి

• కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, నవంబర్ 23 : దివ్యాంగులు క్రీడలు, ఉద్యోగాలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని మినీ స్టేడియంలో మహిళా అభివృద్ధి శిశుసం క్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడోత్సవాలను అట్టహాసంగా నిర్వహించారు. జూనియర్స్, సీనియర్స్, గర్ల్స్, బాయ్స్ విభాగాల్లో షాట్‌పుట్, రన్నింగ్, చెస్, క్యారమ్స్ తదితర పోటీలు నిర్వహించగా, దివ్యాంగులు ఎంతో ఉత్సహంగా పాల్గొని ప్రతిభ కనబర్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. దివ్యాంగుల్లోనూ ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని తెలిపారు. గెలు పొందిన విజేతలకు డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో జయ, సీడీపీవో వెంకటమ్మ, డీపీఆర్వో రషీద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

సర్వేను వేగవంతం చేయాలి..

సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదే శించారు. శనివారం పట్టణంలోని మున్సిపాలిటీ, ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసాగుతున్న డాటా ఎంట్రీని ఆమె పరిశీలించారు. డాటా ఎంట్రీలో ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండరాదని, ఒకటికి రెండుసార్లు చెక్ చేసు కొని కుటుంబాల వివరాలు నమోదు చేయాలన్నారు. డాటా ఎంట్రీకి అవసరమైన కంప్యూటర్లు, ల్యాబ్‌టాప్‌లు సమ కూర్చుకోవాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి నెలాఖరు వరకు నిర్విరామంగా డాటా ఎంట్రీ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 23 : మండలంలోని కందూరుకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా మృతిచెందాడు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి కందూరుకు వెళ్లి ప్రభాకర్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో అడ్డాకుల సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌గౌడ్ ఉన్నారు.

విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలి

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి సమస్యలు నివేదిస్తున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 23 : విద్యాసంస్థల్లో కనీస వసతులు కల్పించే బాధ్యతను అధ్యాపకులు తీసు కోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శనివారం డైట్, బీఈడీ కళాశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి పని ప్రభుత్వ బాధ్యతగా భావించొద్దన్నారు. మనకు సంబంధం లేదని ఎవరైనా భావిస్తే విద్యా వ్యవస్థకు ద్రోహం చేసిన వారే అవుతారన్నారు. డైట్ కళాశాల నూతన భవన నిర్మాణానికి ఈ నెల 30న శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

సమస్యలు నివేదించిన విద్యార్థులు..

బీఈడీ విద్యార్థులు తాగునీరు లేదని, టాయ్‌లెట్లు లేక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసు కొచ్చారు. కనీస సౌకర్యాలు లేకపోవడంతో నానా పాట్లు పడుతున్నట్లు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మా ణాలను ప్రతిపాదనలు సిద్ధం చేసి, పనులు ప్రారం భించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ మేరాజుల్లాఖాన్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరాజు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, కౌన్సిల్ తిరుమల వెంకటేశ్ పాల్గొన్నారు.

పశు గణన పక్కాగా చేపట్టాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, నవంబర్ 23: పశు గణన పక్కాగా చేపట్టాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో పశుగణన సర్వే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సత్యసాయిబాబా జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలను ఎమ్మెల్యే నిర్వహించారు.

సీఎం బహిరంగ సభకు స్థల పరిశీలన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం/భూత్పూర్, నవంబర్ 23 : సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటనను పురస్కరిం చుకొని బహిరంగ సభ ఏర్పాట్లను కలెక్టర్ విజయేందిరబోయి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పోలీసు అధికారులు శనివారం పరి శీలించారు. ఈ నెల 30న జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల తోపాటు వివిధ సమావేశాల నేప థ్యంలో మహబూబ్‌నగర్ క్రిస్టియన్‌పల్లిలోని ఎంవీఎస్ ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ కళాశాల మైదానాన్ని, అనంతరం భూత్పూర్ మండలం అమిస్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బహిరంగ సభ నిర్వహణకు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, అడిషనల్ ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, తాసీల్దార్లు ఘన్సీరాం, రహమాన్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపిక

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 23 : జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఈనెల 26న రాష్ట్ర స్థాయి అండర్-17 సాఫ్టుబాల్ జట్లకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదబాయి శనివారం ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ మొదటి వారంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడాకారులు ఆధార్, బోనఫైడ్‌తో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 9959220075 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సౌత్‌జోన్ పోటీలకు పురుషుల జట్టు..

సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైన పుట్‌బాల్ జట్టుతో పీయూ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, కోచ్‌లు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 23 : సౌత్‌జోన్, ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనే పాలమూరు యూనివర్సిటీ పుట్‌బాల్ పురుషుల జట్టును శనివారం ఎంపిక చేసినట్లు పీయూ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మొత్తం 18 మందితో కేర ళలోని కాళీకాట్ యూనివర్సిటీలో డిసెంబర్ 21 నుంచి 28వ తేదీ వరకు జరిగే సౌత్‌జోన్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కోచ్ సత్యభాస్కర్‌రెడ్డి, ఫుట్‌బాల్ అసోసి యేషన్ కార్యదర్శి భానుకిరణ్, వెంకట్రా ములు, నాగేశ్వర్, నిఖేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆహారంలో నాణ్యత లోపిస్తే చర్యలు

• కలెక్టర్ విజ యేందిర బోయి

వంటగది పరిశుభ్రంగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 23 : సంక్షేమ వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, ఆహారంలో నాణ్యత లేక పోయినా చర్యలు తప్పవని కలెక్టర్ విజయేందిర బోయి హెచ్చరించారు. శనివారం రాత్రి మహబూబ్‌నగర్‌లోని లక్ష్మీనగర్ కాలనీలో గల ఆనంద నిలయం, ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనంద నిలయంలో జీరారైస్ మాడిపోవడం, వసతిగృహంలో వంట గది శుభ్రంగా లేకపోవడంతో వార్డెన్లు, సిబ్బందిపై మండిపడ్డారు. మరోసారి ఇలా జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిన విధంగా మెనూ ప్రకారం రుచికర మైన ఆహారం అందించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సుదర్శన్ తదితరులు ఉన్నారు.

మెరుగైన విద్యను బోధించాలి

భూత్పూర్, నవంబర్ 23 : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను బోధించాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్‌కుమార్ కోరారు. శనివారం ఆయన మండలంలోని తాటిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల రిజిష్టర్, విద్యార్థుల సామర్థ్యాలను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా బియ్యాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం బాగుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

దేవరకద్ర, నవంబర్ 23 : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంఈవో బలరాం సూచించారు. శనివారం మండలంలోని గోపన్‌పల్లి ప్రాథమిక పాఠశాలతోపాటు డోకూర్ సమీపంలోని కస్తూర్భాగాంధీ పాఠశాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి విద్యార్థులతో సమస్యలు తెలుసుకున్నారు.

భోజనంలో నాణ్యత లోపించొద్దు..

మహ్మదాబాద్, నవంబర్ 23 : విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లోపించరాదని మండల విద్యాధికారి రాజునాయక్, తాసీల్దారు తిరుపతయ్య అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని వారు పరి శీలించారు.

కేజీబీవీ తనిఖీ..

మహ్మదాబాద్, నవంబర్ 23 : విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లోపించరాదని మండల విద్యాధికారి రాజునాయక్, తాసీల్దారు తిరుపతయ్య అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని వారు పరి శీలించారు.

పాఠశాలల్లో భోజనం పరిశీలన..

దామరగిద్ద, నవంబర్ 23 : మండల కేంద్రంలోని జీపీఎస్, సీపీఎస్, జేపీ హెచ్‌ఎస్‌లో మధ్యాహ్న భోజనాన్ని శనివారం ఎంపీడీవో సాయిలక్ష్మి, తాసీల్దార్ జయరాములు తనిఖీ చేశారు.

ఎస్సీ హాస్టల్ తనిఖీ..

హన్వాడ, నవంబర్ 23 : మండలంలోని ఎస్సీ హాస్టల్‌ను తాసీల్దార్ కిష్ట్యానాయక్ శనివారం తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి

నారాయణపేట టౌన్, నవంబర్ 23 : స్వామినాథన్ సిఫార్సులను అమలు చేసి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నేత యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డులో సీపీఎం, మాస్ లైన్, రైతు సంఘాల నాయకులు పర్య టించారు. రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీలో రైతులు, కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

నారాయణపేట రూరల్, నవంబర్ 23 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని సింగారం, జాజాపూర్ గ్రా మాల్లో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు ని ర్వహించారు.

అంబులెన్స్‌ను కేటాయించాలి

మూసాపేట, నవంబర్ 23 : మూసాపేట మండలానికి 108 అంబులెన్స్‌ను కేటాయించాలని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన యువకులు శనివారం తాసీల్దార్ రాజుకు స్థానికులు వినతిపత్రం అందజేశారు.

జీవనభృతి అమలు చేయాలి

ఊట్కూర్, నవంబర్ 23 : కార్మికులకు ప్రభుత్వం రూ.12వేలు జీవన భృతిని అమలు చేయాలని ఏఐపీకేఎంఎస్ మండల అధ్యక్షుడు చెన్నప్ప డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పగిడిమర్రిలో కార్మిక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28న ఊట్కూర్ తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వ హించే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

హామీలను నెరవేర్చాలి

ఊట్కూర్, నవంబర్ 23 : కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సంఘం జిల్లా కన్వీనర్ మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లేదంటే ఉద్యమిస్తామన్నారు.

రేపు సదర్ ఉత్సవాలు

నారాయణపేట టౌన్, నవంబర్ 23 : ఈ నెల 25న సదర్ ఉత్సవాలను నిర్వ హిస్తున్నట్లు యాదవ సంఘం నాయకులు రఘువీర్‌యాదవ్, సదర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు బాలప్ప యదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో విలేకరుల సమావేశం వారు మాట్లాడారు.

ఉపాధ్యాయులను మినహాయించాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 23 : సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ కుల గణన సర్వే కంప్యూటరైజేషన్ ప్రక్రియ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు.

కల్వర్టును పరిశీలించిన అధికారులు

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 23 : అడ్డాకుల మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉండే సర్వీస్ రోడ్డు వద్ద కల్వర్టుతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని శనివారం 'నమస్తే తెలంగాణ' దినప్రతికలో 'ప్రమాద భరితంగా కల్వర్టు' అనే శీర్షిక కథ నం ప్రచురిం చడం జరిగింది. ఇందుకు తాసీల్దార్ మదన్‌మోహన్‌గౌడ్ స్పందించారు. కల్వర్టును గ్రామస్తులు, ఎల్‌అండ్‌టీ ప్రతినిధుల తోపాటు కలిసి పరిశీలించారు. ప్రమాద భరితంగా ఉన్న కల్వర్టుకు వెంటనే రక్షణ గోడ నిర్మించాలని టోల్‌ప్లాజా సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఎల్ అండ్‌టీ టోల్‌ప్లాజా ప్రాజెక్ట్ మేనేజర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.

కల్వర్టును పరిశీలిస్తున్న తాసీల్దార్, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు

ఐకేపీ సీసీపై విచారణ

నవాబ్‌పేట వెలుగు కార్యాలయంలో విచారణ చేపడుతున్న డీపీఎం కృష్ణయ్య

నవాబ్‌పేట, నవంబర్ 23 : మండల మహిళా సమాఖ్యలో సీసీగా పని చేస్తూ తప్పుడు వినికిడి లోపం ధ్రువీకరణ పత్రం సమర్పించి పింఛన్ పొందుతున్న ఆవుల కృష్ణయ్యపై ఐకేపీ డీపీఎం కృష్ణయ్య శనివారం విచారణ చేపట్టారు. శనివారం 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో ప్రచురితమైన 'చెవుడు సర్టి ఫికెట్ పేరుతో బురిడీ' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. సీసీ కృష్ణయ్య విచారణకు రాకుండా ముఖం చాటేయడంతో ఏపీఎం జీవరత్నాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణయ్య పింఛన్‌ను వెంటనే రద్దు చేయాలని సిబ్బందికి సూచించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తానని ఆయన తెలిపారు.

గ్రంథాలయాల్లో ఆధునిక టెక్నాలజీ అవసరం

• పీయూ వైస్ ఛాన్స్‌లర్ శ్రీనివాస్


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైస్ చాన్స్‌లర్, అధ్యాపకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 23 : నేటి పోటీ ప్రపంచంలో గ్రంథాలయాల్లో ఆధునిక టెక్నాలజీ అవసరమని పీయూ వైస్ చాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. పీయూ సెంట్రల్ లైబ్ర రీలో పనిచేస్తున్న సీహెచ్ రజిని రచించిన 'లైబ్రరీ ఆటోమేషన్-యూనివర్సిటీస్' అనే పుస్తకాన్ని శనివారం వీసీ చాంబర్‌లో ఆవిష్కరించారు.

లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగాలి..

లక్ష్యానికి అను గుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితేనే విజయం సాధ్యమని పాలమూరు యూనివర్సిటీ ఓఎస్డీ టూ వీసీ మధుసూదన్‌రెడ్డి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సేయింట్ మేరీస్ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు

నారాయణపేట, నవంబర్ 23 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్సిం హులు అన్నారు. శనివారం పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి సబ్ జూ నియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్-8, 10, 12 విభాగాల్లో బాలబాలికలకు పరుగుపందెం, కిడ్స్ జావెలిన్, స్టాండింగ్ బ్రాండ్ జంప్ లాంగ్‌జంప్, షాట్‌పుట్ క్రీడలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు డిసెంబర్ 1వ తేదీన మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసో సియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, వెంకటప్ప, రాకేశ్, జగదీశ్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక ఉపాధ్యాయ, అధ్యాపకుల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 23 : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల అప్‌గ్రేడెడ్ జూనియర్ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి పార్ట్ టైం అధ్యాపకులు, టీచర్ల నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్సీవో కళ్యాణి శనివారం తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థులు అన్ని విద్యార్హత ధ్రువపత్రాలు ఒక సెట్ జిరాక్స్ కాపీలతో ఈనెల 26న ఉదయం 10గంటలకు మహబూబ్‌నగర్‌లోని అప్పన్నపల్లి తిరుమలహిల్స్‌లో గల టీజీటీడబ్ల్యూఆర్ డిగ్రీ కళాశాల(మహిళ)లో నిర్వహించే డెమోకు హాజరు కావాలన్నారు. జేఎల్ తెలుగు, కెమిస్ట్రీ, పీజీటీ సోషల్, ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్, టీజీటీ సోషల్, ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ మొత్తం 16 పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం ఆయా గురుకుల, పాఠశాలల ప్రిన్సిపాళ్ల ఫోన్‌నెంబర్లు కొండాపూర్-9440898336, జడ్చర్ల-8333925369, అచ్చంపేట-8333925372, మన్ననూర్-9490957314, కల్వకుర్తి-9490957316 సంప్రదించాలని పేర్కొన్నారు.

గుడిబండలో శిక్షణ కలెక్టర్ల పర్యటన

అమిస్తాపూర్‌లోలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న స్పెషల్ కలెక్టర్

దేవరకద్ర, నవంబర్ 23 : మండలంలోని గుడిబండలో శనివారం నూతన శిక్షణ కలెక్టర్ల బృందం పర్యటించినట్లు ఎంపీడీవో శ్రీనివాసులు, తాసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. నాలుగు రోజులపాటు పర్యటించి సామాజిక స్థితిగతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు తదితర అంశాలపై ప్రజలను అడిగి తెలుసుకోనున్నట్లు వారు వెల్లడించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన..

భూత్పూర్, నవంబర్ 23 : పట్టణంలోని అమిస్తాపూర్‌లో 3, 5, భూత్పూర్‌లోని 6, 8 పోలింగ్ కేంద్రాలను శనివారం స్పెషల్ కలెక్టర్ మధుసూదన్ పరిశీలించారు. ఓటరు జాబితాకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

తీగల్‌పల్లిలో పర్యటన..

జడ్చర్ల/నవాబ్‌పేట, నవంబర్ 23 : జడ్చర్ల మండలం పోలేపల్లి, నవాబ్‌పేట మండలంలోని తీగల్‌పల్లిలో శనివారం ట్రైనీ సివిల్ సర్వీస్ అధికారులు పర్యటించారు. తీగల్‌పల్లిలో శరణ్‌గోపీనాథ్, కుమార్ శుభం, సౌమ్యామిత్రా, విశాఖ గుప్తా, అశు తోష్‌గుప్తా పర్య టించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాంనాయక్, మాజీ సర్పంచులు జంగయ్య, బాలకిష్టయ్య, భీమయ్య, నా యకులు చెన్న య్య, నారాయణగౌడ్, రాజు, ఆశన్న పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

దేవరకద్ర, నవంబర్ 23 : అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తాసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరి శీలించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ 18ఏండ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసు కోవాలని సూచించారు. ఎన్నికల సంఘం శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బస్వాయిపల్లిలో ఏర్పాటు చేసిన వరి కొను గోలు కేంద్రాన్ని పరి శీలించారు.

ఆలయానికి విరాళం

మూసాపేట, నవంబర్ 23 : మూసాపేటలోని సంకల్పసిద్ధి అయ్యప్ప హరిహర క్షేత్రంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన సత్రానికి శనివారం మధుక అలివేల, రాజేందర్ దంప తుల కుమారుడు కిరణ్‌కుమార్ ఆలయ కమిటీ సభ్యులకు రూ.51,000లు విరాళం అందజేశారు.

బాలానగర్‌లో వీధికుక్కల వీరంగం

బాలానగర్, నవంబర్ 23 : బాలానగర్ మండల కేంద్రంలో వీధి కుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయి. శుక్రవారం సాయంత్రం స్థానిక యావలమ్మ ఆలయ సమీపంలో ఓ బాలుడిని వీధి కుక్కలు తీవ్రంగా గాయపర్చాయి. వీధిలోకి వెళ్లేచాలు మీదపడి కరుస్తున్నాయని ప్రజలు భయాం దోళ వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కలను గ్రామం లోంచి తరిమేయాలని, తమను, పిల్లలను కాపాడాలని శనివారం బాలానగర్ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.

గాంధీజీ ఆశయ సాధనకే పాదయాత్ర

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 23 : మహాత్మాగాంధీ ఆశయ సాధన కోసమే పాదయాత్ర చేపట్టినట్లు రిటైర్డ్ డీఈవో విజయ్‌కుమార్ తెలిపారు. సత్యశోధన పాదయాత్రతో ఆయన శనివారం అడ్డాకులకు చేరుకున్నది. పాదయాత్రకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. బస్టాండ్ అవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సత్యసాయి బాబాకు పూజలు

గండీడ్/ఊట్కూరు, నవంబర్ 23 : భగవాన్ సత్యసాయి బాబాకు మండలంలోని వెన్నాచేడ్‌లో శనివారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. నగర సంకీర్తన, పల్లకీ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఊట్కూరు మండల కేంద్రంలో భక్తులు ఘనంగా నిర్వ హించారు. ప్రభుత్వ దవాఖాన, అంగన్వాడీ కేంద్రాలలో రోగులు, చిన్నారులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు.

మధ్యాహ్న భోజన నిర్వహణ మాకొద్దు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 23 : మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాధ్యతలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు ఇవ్వాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ టీఎస్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, తాహేర్ డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరే ట్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్‌కు వినతి ద్వారంగ సమస్యలను నివేదించారు.

ప్రభుత్వ దవాఖానలను అభివృద్ధి చేయాలి

నారాయణపేట, నవంబర్ 23 : ప్రభుత్వ దవాఖాలను అభివృద్ధి చేయాలని ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, యువజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్, ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానలను సందర్శించి రోగులతో సమస్యలు తెలుసుకున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

భూత్పూర్, నవంబర్ 23 : బస్సు ఢీకొ ట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందిన ఘటన భూత్పూర్ సమీపంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పా ములకు చెందిన తప్పెట లక్ష్మయ్య(57) బైక్‌పై భూత్పూర్ నుంచి నాగర్‌క ర్నూల్ వైపు వెళ్తుండగా, నాగర్‌కర్నూల్ నుంచి మహబూబ్‌నగర్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొ ట్టిఇది. ఈ ప్రమాదంలో లక్ష్మయ్య తలకు తీవ్ర గాయాలు కాగా, 108 ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జడ్చర్ల, నవంబర్ 23 : రాజాపూర్‌కు చెందిన గోపాల్ 44వ జాతీయ రహదారిపై గొల్లపల్లి సమీపంలో రోడ్డుపై ఇసుక తొలగింపు చేస్తుండగా వెనుక నుంచి వచ్చిన డీసీఎం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు.

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు C.Aruna W/o C.Krishna, age 32 years, Occ: Business, R/o H.No.1-79, Maddur Village& Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential house bearing H.no.5-43, assessment No..412, having builtup rcc area of 811.12 SFT,and Tin shed roof area of 232.50 SFT., constructed in plot admeasuring 117.25 Sq Yrds., situated at maddur Village, Maddur mandal, Narayapet Dist.,which is bounded as under; **East:** 3ft Seri & others open place, **West:** House of M Narsappa, **North:** Road, **South:** 3ft Seri & House of B.Balamma.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Taslim Begum D/o Moulana Qureshi, age 40 years, Occ: Business, R/o H.No.1-6-64/40/1, Ashok Nagar, Narayanapet town & Dist., **Applicant / Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot bearing No.22, admeasuring 100 Sq.Yrds, within the land in Sy.No. 463, situated at Pallabuzurgu Village shivar Narayanapet mandal, Narayanapet Dist., which is bounded as under: **East:** Plot No.19, **West:** Plot of Srinivas, **North:** Road, **South:** Plot No.21.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Syed Kafeel S/oSyed Shameem , age 34 years, Occ: Business, R/o H.No.4-7-68, Gopalpet steet Narayanpet town& Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీ కరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరి కైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot bearing No.77, admeasuring 133.33 Sq.Yrds within the land in Sy No.468P& 469P, LP No. 89/95,situated at Padmavathi Colony, Pallabuzurgu Village shivar, Narayanapet mandal, Narayanapet-Dist., which is bounded as under; **East:** 100 ft wide road, **West:** Plot No. 67, **North:** Plot No. 76A, **South:** Plot No. 77A.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Katravath Shanti Bai W/o Chandru , age 32 years, Occ: Business, R/o H.No.1-85/1, Nazeerabad Thanda H/o Nazeerabad, Parigi mandal Vikarabad Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీ కరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరి కైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot bearing No.22 admeasuring 100.00 Sq.Yrds within the land in Sy No.536/A/1 &536/A/2 situated at Parigi Village shivar, parigi mandal, Vikarabad Dist., which is bounded as under; **East:** Plot No. 9, **West:** 25 ft wide road, **North:** Plot No. 21, **South:** Plot No.23.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kandakamla Mallesh, S/o Buggappa, age 51 yeras, Occ: Business, R/o H.No.8-72, Vinayaka Nagar, Kosgi town & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot bearing No.151, admeasuring 139 Sq.Yrds within the land in Sy No.1662/a Ward No.6, situated at Kosgi Village shivar,Kosgi Mandal, Narayanapet Dist., which is bounded as under: ; **East:** 20 Ft wide road, **West:** 12 ft wide road **North:** 6ft Seri, **South:** House of G.Ramesh Constructed in Plot No. 151/A.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kosnam Vijay Kumar Reddy S/o Late Parameshwar Reddy, age 33 years, Occ: Business, R/o H.No.1-67, Achyuthapur Village, Yalal Mandal, Vikarabad Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీ కరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరి కైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential open plot bearing H.No. 1-78Sy. No.2/e/1, having built up RCC area of 1134 SFT, constructed in plot admeasuring 242 Aq, Yrds, situated at Achuthapur Village, Yalal mandal, Vikarabad Dist., which is bounded as under; **East:** Plot of Satyapal Reddy, **West:** road, **North:** Owners place, **South:** Plot of Laxmappa.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★ LUXURIOUS INDEPENDENT HOUSE FOR SALE AT YENUGONDA, G+1 . 150 Sq.Yrds., Prime location, secure neighborhood, all the essential amenities located nearby. Price : 1 crore, **Contact : 9966698792, 9505506523.**
NT- MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.